ఎండీ యూసుఫ్‌కు ఘన నివాళి

వలిగొండ, జూన్ 20 : పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడి తండ్రి ఎండీ యూసుఫ్ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి శుక్రవారం మృతుడి పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులర్పించి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పల్సం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

ప్రిన్సిపాల్ జ్యోతికి వినతి పత్రం అందజేస్తున్న యాదయ్య

సీఈసీ గ్రూప్‌ను తరలించొద్దు

మోటకొండూర్, జూన్ 20: మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో సీఈసీ గ్రూప్‌ను నల్లగొండ జిల్లా అప్పాజీపేటకు తరలించొద్దని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య అన్నారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతికి బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా నడుస్తున్న ఇంటర్ సీఈసీ గ్రూప్‌ను ఈ ఏడాది తరలించడంమేమిటని ప్రశ్నించారు. స్పందించిన ప్రిన్సిపాల్ సీఈసీ గ్రూప్‌ను ఎప్పటిలాగే కొనసాగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శులు ఎగ్గిడి కృష్ణ, కొప్పుల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యుడు బురాన్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ భూమండ్ల యాదయ్య, నాయకులు జివిలికపల్లి వెంకటేశ్, నల్ల జహంగీర్, బొట్ల పాండు, బొలగాని లక్ష్మీనారాయణ, దడిగే మధు, శ్రీనివాస్, ప్రశాంత్ ఉన్నారు.

దాతల సహకారం మరువలేనిది

దాత దయాలాల్ పటేల్‌ను సన్మానిస్తున్న డీఈఓ సత్యనారాయణ

బొమ్మలరామారం, జూన్ 20 : ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు దాతల చేసే సహాయం మరువలేనిదని యాదాద్రి డీఈవో సత్యనారాయణ అన్నారు. జలాల్‌పూర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్‌ను దాత దయాలాల్ పటేల్ శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో పాల్గొని మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా నోట్ బుక్స్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఎఈవో రోజారాణి ఉపాధ్యాయులు మల్లేశం,నిర్మలాజ్యోతి, వరలక్ష్మి, వెంకటలక్ష్మి,సీఆర్పీలు విశ్వరూపం ,శ్రీహరి, జహంగీర్ పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో సత్యనారాయణ

రామన్నపేట, జూన్ 20 : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని డీఈవో సత్యనారాయణ అన్నారు. శుక్రవారం బోగారం ప్రాథమిక పాఠశాలలో దాతల సహకారంతో 1 నుండి 7వ తరగతుల్లో మొదటి, ద్వితీయస్థానం సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకంతో పాటు బహుమతులను ప్రదానం చేశారు. గ్రామస్తులు పాఠశాలలో కనీస వసతులు కల్పించడం పట్ల వారిని అభినందించారు. అనంతరం 1వ తరగతిలో నూతనంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఎంఈవో జ్యోతి, ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మహాసభను విజయవంతం చేయాలి

ఆత్మకూరు(ఎం), జూన్ 20 : ఈ నెల 25న మండల కేంద్రంలో జరగనున్న సీపీఐ 13వ మండల మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి మా రుపాక వెంకటేశ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మహాసభ కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు ముత్యాలు, రాములు, దయాకర్‌రెడ్డి, లింగారెడ్డి, లాల్‌రెడ్డి, పురుషోత్తం పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FOR SALE

★ సూర్యాపేట పాత మెయిన్ రోడ్డులో 600 చ||గజాల నాగేంద్ర కిరాణం, శ్రీనివాసు అపరాల షాపు వెనుక Sale / Development చేయుటకు గలదు. సంప్ర : 9848948440

PLOT FOR SALE

★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

ట్రాక్టర్ ఇంజన్ RC పోయినది

సహపత్ పేషన్, S/o. మంగ్, R/o. సహపతతండ (గ్రా) H/o. తాసేదార్‌పల్లి, గుర్రంపోడు (మం), నల్లగొండ జిల్లా, నా యొక్క మహీంద్ర ట్రాక్టర్ 575 డీఐ ఇంజన్ ఒరిజినల్ RC (Engine No.2KF3MAA3298, Chassis No. MBNAAALEGK 2F00859, RE No.TS05UD5677) సహపత్ తండ నుండి గుర్రంపోడుకు ట్రాక్టర్‌పై వెళ్తుండగా పోయినది దొరికినవారు సంప్ర||6300552945.
NLG

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ: 9182777625, 9182777635		దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059	సూర్యాపేట: 9182777630	భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059	కోదాడ: 9182777630	చౌటుప్పల్: 9182777638

ఆగిఉన్న వాహనాలతో..
ప్రమాదాలు

జాతీయ రహదారిపై ఆగిఉన్న వాహనాలు

చౌటుప్పల్ , జూన్ 13 : చౌటుప్పల్ 65వ జాతీయ రహదారిపై ప్రయాణం చేయాలంటే వాహనదారులు జంకుతున్నారు. గమ్యస్థానం చేరే వరకు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. రోడ్డు పక్కన ఆగిఉన్న వాహనాలతోనే ఈ ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. అధిక ప్రమాదాలు ఆగిఉన్న వాహనాలతోనే చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాల్లో మృతులు, క్షతగ్రాతుల సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. దండు మల్కాపురం, దర్మోజిగూడెం, లింగోజిగూడెం తదితర గ్రామాల్లో ట్రాక్ పార్కింగ్‌లు ఉన్నా వాటిని ఎవరూ వినియోగించుకోవడం లేదు. వాహనాలు మరమ్మతులకు గురైనా, ఏదైనా అవసరం నిమిత్తం రోడ్డు పక్కన నిలుపుతున్నారు. అక్కడ ఎలాంటి సూచికలు బోర్డు పెట్టడం లేదు. దీంతో ముందు వచ్చే వాహనాలు ఢీకొంటున్నాయి. ఈ ప్రమాదాల్లో ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ క్రమంలో ఈ నెల 4న ఖైతాపురం వద్ద ఆగిఉన్న లారీని బస్సు ఢీకొని బస్సు డ్రైవర్‌తోపాటు ప్రయాణికురాలు మృత్యువాత పడ్డారు. మరో 18 మంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ సంఘటన అనేకం ఇక్కడ చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికైనా ఆగిఉన్న వాహనాలపై నిఘా పెంచాలని సంబంధిత అధికారులను ప్రయాణికులు కోరుతున్నారు.



ఆగిఉన్న ట్రక్‌ను ఢీకొన్న బస్సు (ఫైల్)

ఎలాంటి సిగ్నల్ ఇవ్వడం లేదు

రోడ్డుపై వాహనాలు నిలిపినప్పుడు వాహనదారులు ఎలాంటి సిగ్నల్ ఇవ్వడం లేదు. రాత్రి సమయాల్లో అధికంగా నిలుపు తున్నారు. దీంతో దగ్గరకు వచ్చే వరకు వాహనాలు కనిపించడం లేదు. రోడ్డు పై ఆపకుండా చర్యలు తీసుకోవాలి.రోడ్డుపై నిలిపే వాహనాదారులకు సైతం ప్రమాదాలపై అవగాహన కల్పించాలి.

వినోద్‌కుమార్, వాహనదారుడు, చౌటుప్పల్

ప్రతినిత్యం హైవే పెట్రోలింగ్

ప్రతి నిత్యం జాతీయ రహదారిపై హైవే పెట్రోలింగ్ నడుస్తుంది. ఆగిఉన్న వాహనాలు కనిపిస్తే పక్కకు పెట్టిస్తున్నం. రహదారికి దూరంగా ట్రాక్ పార్కింగ్‌లో పెట్టాలని డ్రైవర్లకు సూచిస్తున్నాం. ఆకస్మాత్తుగా ఆగిపోతే సరైన సిగ్నల్స్ పెట్టాలని అవగాహన కూడా కల్పిస్తున్నాం.

సీఐ మన్మథకుమార్

సమగ్ర సమాచారంతో రావాలి
కలెక్టర్ అధికారులకు సూచన

భువనగిరికలెక్టరేట్, జూన్ 20 : ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఐదు మంది సభ్యులు నేడు కలెక్టర్ కార్యాలయానికి రానున్నారు. నేపథ్యంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో రావాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, అదనపు కలెక్టర్ భాస్కరరావుతో కలసి కలెక్టర్ సమీక్షించి మాట్లాడారు. ఈ సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు సరైన జాబితా పూర్తి సమాచారంతో రావాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖలు, ఎస్సీ, ఎస్టీ ద్వారా అమలు జరిగే పథకాలపై 2024 నుంచి 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తి సమాచారం తయారు చేసుకుని సమావేశానికి సకాలంలో హాజరు కావాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్‌రెడ్డి, ఇంచార్జ్ ఎస్సీ సంక్షేమ అధికారి శ్యాంసుందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతి అధికారి సునంద, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతున్న మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

పారిశ్రామికవేత్తల కుటుంబానికి
పరామర్శ

బొమ్మలరామారం, జూన్ 12 : మండల కేంద్రంలోని ఏపీ ఎక్స్‌ప్లోసివ్ కంపెనీ యజమాని ఐలేని వెంకటేశ్వరరెడ్డిలకు ఇటీవల మాతృ వియోగం జరిగింది. శుక్రవారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి పారిశ్రామికవేత్తల కుటుంబాన్ని కీసర మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో పరామర్శించి, దశదినకర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాల్వోకంపెనీ యజమాని ఐలేని జయరాంరెడ్డి, రిజినెన్స్ కంపెనీ యజమాని ఐలేని ఇంద్రసేనారెడ్డి, మాజీ శాసన సభ్యుడు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మైనపల్లి హనుమంతరావు, పీఏసీఎస్ చైర్మన్ గూదె బాలనర్సింహ,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలగాని వెంకటేశ్ గౌడ్, యాదగిరి గుట్ట మండల బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య కోండోజు అంజనేయులు, కట్ట శ్రీకాంత్‌గౌడ్ , బి.మల్లేశం, వెంకటేశం,రమేశ్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బొమ్మలరామారం, ఎపీ ఎక్స్‌ప్లోసివ్ కంపెనీ యజమాని ఐలేని వెంకటేశ్వరరెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

నర్సింహులును సన్మానిస్తున్న బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్



ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

గొర్లకాపరుల సంఘం జిల్లా
ఉపాధ్యక్షుడిగా జల్లి నర్సింహులు

ఆలేరు టౌన్, జూన్ 20 : ఇటీవల జరిగిన గొర్ల కాపరుల సంఘం ఎన్నికలో ఆలేరు కు చెందిన జల్లి నర్సింహులు జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. శుక్రవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్ శాలువాతో నర్సింహులును సన్మానించారు. ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ గొర్ల కాపరుల అభ్యున్నతి కోసం కృషి చేస్తామన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై పోరాటం చేసి హక్కులను సాధిస్తామని చెప్పారు. ఆలేరుకు చెందిన గాజుల చంద్రయ్య జిల్లా డైరెక్టర్‌గా ఎన్నిక కాగా, డైరెక్టర్‌గా చక్కు బాలయ్య ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో జూకంటి ఉప్పల్లయ్య, మండల రామూర్తి, బండ జహంగీర్, జింకల భారత్, రాజుల వెంకటేశ్, కటిక వెంకటేశ్, చిన్నం నాగయ్య, నర్సయ్య, మల్లాస్వామి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

భూదాన్‌పోచంపల్లి, జూన్ 20 : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలో హెచ్ఎండీఏ ద్వారా 7.90 కోట్ల రూపాయలతో మండలంలో పలు గ్రామాలకు 9.10 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ సాగు నీటి వనరుల కోసం పిల్లాయిపల్లి, బునాదిగానికాల్వ, ధర్మారెడ్డిపల్లి కాల్వలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 500 కోట్లు కేటాయించిందని, మండల పరిధిలో కాలువల మరమ్మత్తు పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. మూసిలోకి మురికి నీరు రాకుండా 25 ఎస్ టీపీ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంటును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవకుమార్, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకులు తడక వెంకటేశ్, సామ మధుసూదన్ రెడ్డి, మర్రి నరసింహారెడ్డి, పోచంపల్లి బ్యాక్ చైర్మన్ తడక రమేశ్, నాయకులు అనిరెడ్డి జగన్‌రెడ్డి, కొట్టం కరుణాకర్‌రెడ్డి, అంబరీష్‌రెడ్డి, కాసుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ఉల్లాసం

ఆలేరు టౌన్, జూన్ 20 : యోగాతో శారీరక వికాసంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తుందని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలోని యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో ఎన్‌సీసీ అధికారి వెంకటేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆమె ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ యోగా చేయడం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్యంగా కూడా ఉంటారన్నారు. నేటి సమాజంలో యోగా ఎం తోగానో దోహదపడుతుందన్నారు. యోగా చేయడం ద్వారా ఆర్యోగ సమస్యలు కూడా దూరమైతయాన్నారు.శనివారం జరిగే యోగా దినోత్సవాన్ని విజయవంత చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీసీ అధికారి దూడల వెంకటేశ్, ఎన్‌సీసీ క్యాడేట్స్ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి

మోత్కూరు, జూన్ 20: రాష్ట్రంలోని కాం గ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. శుక్రవారం మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని కేఆర్ భవనంలో పార్టీ 14వ మహాసభలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి ఒకటి రెండు అమలు చేసి మిగతా వాటిని విస్మరించిందన్నారు. కేంద్రంలోని ప్రధాని మోదీ ప్రభుత్వం దేశంలోని ప్రజలను జనధన ఖాతాలను తెరిపించి మోసం చేసిందన్నారు. మల్లేశ్, శేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి దామోదర్‌రెడ్డి, సత్యనారాయణ, లక్ష్మీనర్సయ్య, చంద్రయ్య, వెంకట్, సుదర్శన్, అంజయ్య, రాములు, తిరుపతయ్య, రాము లు, కన్నయ్య, యాదగిరి పాల్గొన్నారు.

భార్య సంపాదన మీద బతుకున్నానని..

సంస్థాన్ నారాయణపురం, జూన్ 20 : చేసిన అప్పులు తీర్చలేక, భార్య సంపాదన మీద ఆధారపడుతున్నాని మానసిక వత్తిడికి గురై ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సర్వేల్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ సిద్ధికి(26) అఫీజా బేగంకు రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. సిద్ధికి కారు నడపడంతో పాటు కార్లు అమ్ముడం, కొనుగోలు చేసేవాడు. సంవత్సరం క్రితం భార్య అఫీజాబేగంకు సర్వేల్ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం వచ్చింది. భార్యాభర్తలిద్దరూ సర్వేల్ గ్రామానికి వచ్చి అద్దె ఇంట్లో ఉంటున్నారు. అప్పులు చేసి భార్య సంపాదన మీద బతుకుతున్నాని సిద్ధిక్ తీవ్ర మానసిక వత్తిడికి గురైయ్యాడు. శుక్రవారం ఉదయం భార్య పాఠశాలకు వెళ్లిన తర్వాత సిద్ధిక్ ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ జగన్ తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలి

చౌటుప్పల్, జూన్ 20 : మండలకేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ శుక్రవారం ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. కళాశాల లేకపోవడంతో గత 30 ఎండ్ల నుంచి నిరుపేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆయన అన్నారు. ప్రైవేటులో ఫీజులు చెల్లించి చదువలేక మధ్యలో మానేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చౌటుప్పల్, జూన్ 20 : దండు మల్కాపురం, తూప్రాన్‌పేట, ఖైతాపురం తదితర గ్రామాల్లో శనివారం విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఏఈ రాజుల సతీశ్ శుక్రవారం ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. దండు మల్కాపురం సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా ఉదయం 6 గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. సంబంధిత గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

వాయిదా పడ్డ టెండర్లకు 28న వేలం పాట

వలిగొండ, జూన్ 20: వెంకటాపురం గ్రామ పరిధిలోని మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం వేములకొండ గుట్టపై వివిధ రకాల వ్యాపార సముదాయాలు వేలంపాట వాయిదా పడింది. సత్యనారాయణ స్వామి వ్రతం సమాగ్రి, ఫొటోస్టూడియో నిర్వాహణ, కొబ్బరికాయల విక్రయం, కూల్‌డ్రింక్స్ హోటల్ నిర్వాహణ హక్కుల కోసం వాయిదా పడింది. ఈ వేలం పాటను ఈ నెల 28న నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

జ్యోతిబాపూలే డిగ్రీ కళాశాలకు దరఖాస్తుల ఆహ్వానం

భువనగిరి కలెక్టరేట్, జూన్ 20 : అనంతారం గ్రామంలో మహాత్మా జ్యోతిబాపూలే పురుషుల డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎల్ల స్వప్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే డిగ్రీ కళాశాలలో ఈ విద్యాసంవత్సరానికి స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైయింది. బీఎస్‌సీ (ఎంపీసీ), బీఎస్‌సీ (ఎంపీసీఎస్), బీఎస్‌సీ (ఎంఎస్‌సీఎస్), బీఎస్‌సీ(బీజెడ్‌సీ), బీకాం(సీఏ), బీఏ(ఈపీహెచ్) కోర్సులలో ప్రవేశాలకు అర్హత పొందిన విద్యార్థులు జూన్ 24వ తేదీ వరకు సంబంధిత ధ్రువపత్రాలు సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ఉచిత భోజనం వసతితో పాటు యూనిఫాం, టెక్స్ట్ బుక్స్, నోట్ పుస్తకాలు, షూస్, ట్రాక్ సూట్, బెడ్ షీట్స్ అందజేస్తామన్నారు.

పాము కాటుతో రైతు మృతి

తండ్రి కరుణాకర్‌రెడ్డికి తలకొరివి పెట్టిన కుమార్తె శృతి

మోత్కూరు, జూన్ 20: దాచారంలో రైతు అండెం కరుణాకర్‌రెడ్డి(56) పాము కాటుతో మృతి చెందారు. వ్యవసాయ బావి వద్ద పాము కాటు వేయడంతో అపస్మారక స్థితికి చేరుకున్న ఆయనను వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మృతి చెందాడు. అతడికి భార్య బాలమణి, కుమార్తె శృతి ఉన్నారు. తన కుమార్తె తలకొరివి పెట్టి ముందు నడిచింది. కరుణాకర్‌రెడ్డి మృతితో గ్రామస్తులు కన్నీరుమున్నీరయ్యారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ఆత్మకూరు(ఎం), జూన్ 20 : మండల కేంద్రానికి చెందిన పరకాల రమేశ్ మాద నర్సయ్య, ఎండీ జానిమీయ, తయ్యాలంకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను శుక్రవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ జన్నాయికొడె నగేశ్, సిద్దులుగౌడ్, మల్లేశం, అనంతరెడ్డి, హనుమత్, వెంకన్న తదితరులున్నారు.

చేనేత కళాకారులను ఆదుకుంటాం

ఆలేరు టౌన్, జూన్ 20 : ఆలేరు నియోజకర్గంలోని చేనేత కళాకారులను ఆదుకుంటామని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఆలేరు పట్టణంలోని స్థానిక వైఎస్ఎన్ గార్డెన్‌ల్లో ఏర్పాటు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ మరియు చేనేత త్రిప్టు ఆర్‌డీ 2 చెక్కుల పంపిణీలో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కళాకారులకు చేయూతను అందిస్తుందని చెప్పారు.

యువకుడి ఆత్మహత్య

బీబీనగర్, జూన్ 20 : ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. సీఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జనగాం జిల్లా రఘునాథ్‌పల్లి మండలం మండేలగూడెం గ్రామానికి చెందిన డ్యాగల కిరణ్ (26) హైదరాబాద్‌లో కొరియర్ సర్వీసెస్‌లో పనిచేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో తరచూ బాధపడుతుండేవాడని జీవితంపై విరక్తి చెంది శుక్రవారం జైనపల్లి గ్రామ శివారులో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.